# గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.సంజయ్ కుమార్
# మరియు
# గౌరవనీయ న్యాయమూర్తి శ్రీమతి అనిస్

## అప్పీల్ సూట్ సంఖ్య.372/2016

**తీర్పు:** ( *గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ సంజయ్ కుమార్ గారిచే వెలువరించబడెను* )

అప్పీలుదారు ఓ.యస్.సంఖ్య.56/2004లో వాదిగా ఉన్నాడు. XIV అదనపు జిల్లా జడ్జి, రంగారెడ్డి జిల్లా, ఎల్.బినగర్ వారు అట్టి ఓ.యస్.ను తేది.11-02-2016 నాడు తీర్పు మరియు డిక్రీ ద్వారా కొట్టివేసిరి.

2. వాది తరపున 28 ఆధార పత్రములు గుర్తించబడినవని తీర్పుకు అనుబంధముగా ప్రతిబింబిస్తుంది.ఇలా ఉండగా, అప్పీలు దారు/వాది తరపు విద్యావంతుడైన న్యాయవాది సి.హెచ్ రమేష్ బాబుకు ప్రతిగా విద్యావంతుడైన న్యాయవాది శ్రీ ప్రభాకర్ శ్రీ పాద, సబ్జెక్టు సూట్ లో ఆధార పత్రముల సర్టిఫైడ్ కాపీలు ఎగ్జిబిట్స్ ఏ-29 నుండి ఎ-32 వరకు గుర్తించబడిన వాటిని మాకు అందజేసెను.ఇట్టి పత్రములు చాలా కాలము క్రితమే, తేది.23-09-2013న వాది, పి.డబ్ల్యు-1గా తెలుపుచూ గుర్తించెను.అప్పీలులో తీర్పును

తేది.11-02-2016న జారీ చేసిరి.అయిననూ, ట్రయల్ కోర్టు వారు తీర్పుతో గల పత్రముల గూర్చి సూచించ లేదు. మరియు అనుబంధములో సాక్ష్యాధారముగా చూపలేదు.సూట్ లోని లిఖిత పత్రముల సాక్ష్యాధార రుజువులు విషయములో ట్రయల్ కోర్టు వారు అవలంభించిన నిర్లక్ష ధోరణి వలన అప్పీల్ లో ఇచ్చిన ఈ తీర్పును లోపకారణముతో కొట్టివేయుట తప్ప, మాకు వేరే అవకాశము లేదు. మరియు సూట్ను చట్టరీత్యా, మొత్తము మౌఖిక మరియు లిఖిత పూర్వక సాక్ష్యాధారములను తాజాగా, పరిశీలించుటకు ట్రయల్ కోర్టు వారికి త్రిప్పి పంపడమైనది.

3. మొదటి, మరియు మూడవ ప్రతివాది నుండి 8వ ప్రతివాది తరపు విద్యావంతుడైన న్యాయవాది శ్రీ కౌటూరు పవన్ కుమార్ ఈ విధముగా వాదించెను; మొత్తము తీర్పును కొట్టివేయకుండా, పరిగణంలోనికి ముందు తీసుకొనని లిఖిత పత్రములను పరిశీలించాలని ట్రయల్ కోర్టు వారిని ఆదేశించవలెను. అయిననూ, ఇట్టి మనవిని మేము అంగీకరించుటకు ఒప్పుకొనము. ఎందు కంటే, ట్రయల్ కోర్టు వారు వారి

ముందు పెట్టిన లిఖిత పూర్వక సాక్ష్యాధారముల గూర్చి గ్రహింపు లేకపోవుట, వారు ఈ కేసులో మనసును బుద్ధిని ఉపయోగించలేదనెడి సంగతి బాహ్యాముగా స్పష్టమైనది.

4. ట్రయల్ కోర్టు వారి ప్రధాన బాధ్యత ఏమనగా, సూట్ లో ప్రవేశపెట్టిన మొత్తము సాక్ష్యాధారాలను పరీక్షించిన తరువాత కేసులో పొందుపర్చిన అంశముల గూర్చి, తీర్మానించవలెను.ప్రస్తుత కేసులో జగిరినట్లుగా, లిఖిత పూర్వక సాక్ష్యాధారములను దాటి వేయుట మాఫీ చేయబడదు. ట్రయల్ కోర్టు వారు యొక్క ఈ కఠినమైన తప్పు వలన అప్పీలోని తీర్పును ఈ లోప కారణముతో మేము తప్పని సరిగా కొట్టివేయవలసి వచ్చెను.

5. తొమ్మిదవ ప్రతివాది నుండి 21వ ప్రతివాది వరకూ, ఈ అప్పీలులో నోటిసులు అందుకొనకుండా తిరిగి వచ్చినవి, కానీ ఈ అప్పీల్ గానీ సూట్లో గానీ పైన చెప్పబడిన ప్రతివాదులు/ప్రతివాదులకు వ్యతిరేకముగా వెళ్ళుటకు అప్పీలుదారు/వాది ఇచ్ఛయించుట లేదని విద్యావంతుడైన న్యాయవాది శ్రీ ప్రభాకర్ శ్రీ పాద మాకు తెలిపిరి. వాది తరపు విద్యావంతుడైన న్యాయవాది తెలిపిన సంగతిని రికార్డు చేసిరి.

6. ఆ ప్రకారము అప్పీలు ఆమోదించబడెను. ట్రయల్ కోర్టు వారు ఇది రెండవసారి ఇచ్చు తీర్పు అని గుర్తుపెట్టుకొని, సూట్ ను త్వరితగతిని పరిష్కరించుటకు ప్రయత్నించవలెను. సూట్ కు సంబంధించిన ఒరిజినల్ రికార్డును ఆఫీసు వారు త్వరగా త్రిప్పి పంపాలని ఆదేశించడమైనది.

ఈ తుది ఉత్తర్వు వలన, పెండింగ్ లో వున్న ఇతర పిటిషన్లు ముగిసిపోయినవి.

ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వులు లేవు.

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

న్యాయమూర్తి సంజయ్ కుమార్

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - ....

అనిస్, న్యాయమూర్తి

తేదీ: 01.12.2016

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.సంజయ్ కుమార్
మరియు
గౌరవనీయ న్యాయమూర్తి శ్రీమతి అనిస్

**<u>అప్పీల్ సూట్ నెం. 372/ 2016</u>**

డిసెంబర్ 1, 2016